జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
వార్త KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 31-12-2023 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 07 పేజీలు : 4 వెల : 5-00

అప్పుల ఊబిలో విద్యుత్ రంగం

- గత ప్రభుత్వం నిర్వాకం..లెక్కలన్నీ తారుమారు
- ఇప్పుడు సమష్టి కృషితో లక్ష్యాలను అధిగమిద్దాం
- బీటీపీఎస్ అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమాం

మణుగూరు
జర్నలిస్ట్ వార్త
విద్యుత్ సెక్టార్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. విద్యుత్ కొనుగోలుకు రూ.30,406 కోట్లు, బకాయిల పేరుతో రూ.59,580 కోట్లు అప్పు చేసి లెక్కలు లేకుండా తారుమారు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను శనివారం భట్టి సందర్శించారు. జెన్‌కో అధికారులతో కలిసి వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు.

- మిగతా 2లో పేజిలో

ఆధునీకరించిన అయోధ్య స్టేషన్

- అయోధ్యధామ్ రైల్వే స్టేషన్ ప్రారంభం
-యోగితో కలిసి ప్రారంభించిన ప్రధాని మోడీ
-రోడ్‌షోతో ఆకట్టుకున్న ప్రధాని

2లో

సిఎం రేవంత్‌రెడ్డితో నాగార్జున దంపతుల భేటీ

వివరాలు 2లో

పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన నాగ్

ముఖ్యమంత్రి వెటకారం సరికాదు

- వాహనాలను కొని దాచుకోలేదు
-భద్రత అంతా ఇంటిలిజెన్స్ చూస్తుంది
-కాన్వాయ్ క్రూజర్లపై మీడియాతో
-ఎమ్మెల్సీ కవిత

వివరాలు 3లో

మూసేసిన బళ్లను తెరిపించండి

బడిలని ఊరు ఉండకుండా చూడాల్సిందే
చదువుకోసం పట్టణాలకు వెళ్లే దురవస్థ రాకూడదు
డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమించండి
ఉమ్మడి జిల్లాకో ÷-కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం
విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక నిర్ణయం

హైదరాబాద్,డిసెంబర్30 **జర్నలిస్ట్ వార్త**
తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బడిలేని గ్రామం ఉండరాదని అన్నారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే. ఏ ఒక్క బాలబాలికలు చదువు కోసం ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలను తెరిపించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలోమూసేసిన పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... .తెలంగాణలో బడి లేని పంచాయతీ ఉండొద్దన్నారు. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందేనని రేవంత్రెడ్డి ఆదేశించారు. దీనికోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీకి చర్యలను తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.
రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డిఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన

- మిగతా 2లో పేజిలో

రేపు నింగిలోకి

పీఎస్ఎల్‌వీ సీ58 రాకెట్

నాలుగు దశల అనుసంధానం పనులు పూర్తి
పీఎస్ఎల్‌వీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 60వది

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా):**జర్నలిస్ట్ వార్త**
నూతన సంవత్సరం 2024, జనవరి ఒకటో తేదీ ఉదయం 9.10 గంటలకు సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ సీ58 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. నాలుగు దశల రాకెట్ అనుసంధానం పనులు పూర్తి చేసి.. ఎంఎస్‌టీ నుంచి ప్రయోగ వేదికకు అనుసంధానం చేశారు. ఈ ప్రయోగానికి సంబంధించి శనివారం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డుకు అప్పగించారు. అనంతరం లాంచ్ ఆథరైజేషన్

- మిగతా 2లో పేజిలో

మంత్రి బొత్సఇంటి ముట్టడికి

అంగన్‌వాడీల యత్నం

- పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డు పైన బైటాయింపు
-పోలీసులతో తోపులాటలో ఒకరికి గాయాలు
-మద్దతు తెలిపిన సిపిఎం, సిఐటియు నాయకులు

2లో

ఎగబడి చలాన్లు కడుతున్న వాహనదారులు

రెండు రోజుల్లోనే రూ.8.44 కోట్ల ఆదాయం

హైదరాబాద్,డిసెంబర్ 29
వాహనదారులతో చలాన్లు కట్టించడానికి అధికారులు ఎన్నో తిప్పలు పడుతుంటారు. భయపెట్టినా, బతిమాలినా ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు చెల్లించడానికి మొగ్గు చూపరు. అయితే అధికారులు తీసుకున్న ఓ నిర్ణయంతో వాహనదారులు మాత్రం ఎగబడి చలాన్లు కడుతున్నారు. ఎంతలా అంటే.. ఏకంగా సర్వర్ హ్యాంగ్ అయ్యేంతలా. వివరాల్లోకి వెళితే.. తెలంగాణలో ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల చెల్లింపునకు భారీ రెస్పాన్స్ వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 9.61 లక్షల చలాన్లు వాహనదారుల ఇప్పటి వరకు చెల్లించారు. చలాన్ల ద్వారా రెండు రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.8.44 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. కేవలం హైదరాబాద్ పరిధిలోనే 3.54 లక్షల చలాన్ల చెల్లింపులు జరిగినట్లు తెలిపారు. దీంతో ఒక్క హైదరాబాద్ పరిధిలో చలాన్లతో రూ. 2.62 కోట్ల ఆదాయం సమకూరింది. సైబరాబాద్ పరిధిలో 1.82లక్షల చలాన్ల చెల్లింపు జరగగా రూ.1.80 కోట్ల ఆదాయం వచ్చింది. రాచకొండ పరిధిలో 93 వేల చలాన్ల చెల్లింపు జరగగా.. రూ.76.79 లక్షల ఆదాయం వచ్చింది. చెల్లింపుల తాకిడితో తరచూ సర్వర్ హ్యాంగ్ అవుతోంది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల వసూలు విషయంలో తెలంగాణ పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ చలాన్ల విషయంలో తెలంగాణ పోలీసులు భారీ డిస్కౌంట్ ఇచ్చారు. గతంలో ఇచ్చిన దాని కన్నా ఎక్కువ వెసులుబాటు కల్పించారు. మరోవైపు ఖమ్మంలోని ట్రాఫిక్ పోలీసులు వాహనాల చలానా డిస్కౌంట్ లపై వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాన సెంటర్‌లలో చలాన్లపై ప్రభుత్వం ప్రకటించిన డిస్కౌంట్‌ల గురించి మైక్‌లోచెబుతూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. సెంటర్లలో వాహనదారులను ఆపి వారికి డిస్కౌంట్‌ల గురించి వివరిస్తూ వారితో చలనాలను కట్టిస్తున్నారు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు. ఇక, ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను డిస్కౌంట్‌తో కట్టే అవకాశం కల్పించారు. జనవరి 10వ తేదీ వరకు చలాన్లను ఆన్‌లైన్‌తో పాటుగా మీ సేవ కేంద్రాల్లో కూడా చెల్లించే వెలుసుబాటు ఇచ్చారు. టూ వీలర్స్, త్రీ వీలర్స్ వాహనాలపై 80 శాతం, ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్‌పై 60 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీ ఇచ్చింది.

రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా?

హైదరాబాద్, డిసెంబర్ 29
: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసాపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ స్కీం అర్హుల విషయంలో కొత్త నిబంధనలు తెస్తు న్నట్టు సమాచారం. రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా అందనుందా అనే చర్చ జరుగుతోంది. అలాగే, పెట్టుబడి సాయానికి పరిమితి విధించే దిశగా కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తోందా అనేది కూ డా ప్రశ్న. రైతుభరోసాకు రేషన్ కార్డును లింక్ చేసే దిశగా చర్యలు చేపట్టడమే అందుకు కారణం. ప్రస్తుతం ప్రజాపాలన కార్యక్రవ ంలో భాగంగా 'గ్యారెంటీ' దరఖాస్తులకు రేషన్ కార్డు ప్రతిని జత చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. దాని ప్రకారమే దరఖాస్తులో రేషన్ కార్డు నంబర్, రైతుభరోసా కాలమ్ ఉన్నాయి. దీన్ని బట్టే పెట్టుబడిసాయానికి, రేషన్ కార్డుకు లింక్ చేస్తారన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. సాధారణంగా ప్రతిసారి సీజన్‌కు ముందుకు కొత్త రైతులు ఎవరైనా

ఉంటే వారి నుంచి ఆయా ఏఈవోలు దరఖాస్తులు స్వీకరించి వారి పేర్లను రైతుబంధు జాబితాలో చేర్చుతారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాకు కొత్త రైతుల ఎంపికను ప్రత్యేకంగా రేషన్ కార్డుతో సంబంధం ఉన్నటువంటి గ్యారెంటీల దరఖాస్తులో చేర్చింది. ఇది ఏ మేరకు సక్సెస్ అవు తుందో పరిశీలించాక ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని తెలిసింది. ఆహార భద్రత నిబం ధనల ప్రకారం తెల్ల రేషన్‌కార్డు పొందాలంటే తడి భూమి 3.5 ఎకరాల వరకు, మెట్ట భూమి 7.5 ఎకరాల వరకు ఉండాలి. అంటే ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి గరిష్ఠంగా 7.5 ఎకరాల వరకు భూమి ఉంటుంది. దీంతో రైతుభరోసాకు తెల్ల రేషన్‌కార్డును లింక్ చేస్తే 7.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు మాత్రమే పెట్టుబడి సాయానికి అర్హులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభు త్వం కూడా రేషన్‌కార్డు నిబంధనలకు కాస్త అటుఇటుగా భూ పరిమితి పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం రైతుబంధులో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా, 1.52 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో 8 నుంచి 54 ఎకరాల వరకు సుమారు 3 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరి వద్ద 26 లక్షల ఎకరాల భూమి ఉన్నది. వీరికి సుమారు రూ.13 కోట్ల వరకు రైతుబంధు అందు తున్నది. అయితే 8 ఎకరాల్లోపు రైతుల్లోనూ రేషన్‌కార్డు లేని రైతులు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు వారు రేషన్‌కార్డు లేకపోతే రైతుభరోసా ఇవ్వరా? అని ఆందోళన చెందుతున్నారు.

ప్పటికే సీఎం, మంత్రుల సంకేతాలు తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ రైతుభరోసాలో భూ పరిమితికి మద్దతుగానే తన వైఖరిని వెల్లడించింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆ పార్టీ మంత్రి సీతక్క, సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతుభరోసా పరిమితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద భూస్వాములకు, పాడుపడ్డ భూములకు రైతుబంధు ఇస్తున్నారని, దీన్ని కచ్చితంగా సవరిస్తామని స్పష్టం చేశారు. గ్యారెంటీల దరఖాస్తు ఆవిష్కరణ సందర్భంగానూ రైతుభరోసా పరిమితిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించటంతో దీనిపై జోరుగా చర్చ జరుగుతున్నది. అయితే ఈ యాసంగి సీజన్‌కు నిబంధనల్లో మార్పులు చేర్పులకు సమయం లేకపోవటంతో ఈసారికి పాత పద్ధతిలోనే రైతుబంధు పంపిణీ చేస్తోంది.. వానకాలం సీజన్ నాటికి భారీ మార్పులు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా ఎకరానికి రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.7,500 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. అంటే ప్రస్తుతం ఏటా రూ.15 వేల కోట్లు అవసరం అవుతుండగా, ఇక నుంచి రూ.22,500 కోట్లు అవసరం కానున్నాయి. అయితే ఇంత ఆర్థిక భారం మోయడం ప్రభుత్వానికి ఇబ్బందికరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

తెలంగాణలో కరోనా తాజా కేసుల ఎన్ని?

హైదరాబాద్ , డిసెంబర్ 29(?: కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 తో కేసులు పెరుగు తుండటంతో యావత్తు దేశం అప్రమత్తమైన విషయం తెలిసిందే. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. మొన్నటి వరకు కరోనా కేసుల వివరాలతో కూడిన రోజువారీ బులిటిన్‌ను విడుదల చేసిన వైద్యారోగ్యశాఖ రెండు రో జులుగా బులిటిన్‌ను నిలిపివేసింది. రాష్ట్రవ్యాప్తంగా రోజూ 10 నుం చి 12 కేసులు నమోదయ్యా యి. అందులో 90 శాతం కేసులు గ్రేటర్ పరిధిలోవే. అనారోగ్యంతో ఉస్మానియా జనరల్ హాస్పిట ల్‌లో చేరిన ఐదుగురు రోగులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ కాగా, వారిలో ఇద్దరు మృతిచెందారు. మరుసటి రోజు బులెటిన్‌ను నిలిపివేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో గురువారం ఒక్కరోజే 87 కేసులు నమోదై, రెండు మరణాలు సంభవించాయి. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కొవిడ్ తాజా కేసుల సమాచారం ఇవ్వకపోవటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉత్తర భారతాన్ని కమ్మేసిన పొగమంచు

న్యూఢిల్లీ, డిసెంబర్29 దట్టమైన పొగమంచు ఉత్తర భారతాన్ని కప్పివేసింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ మధ్యప్రదేశ్‌ను మరో రెండు రోజులపాటు దట్టమైన పొగమంచు కమ్మేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 31 తర్వాత పొగ మంచు క్రమంగా తగ్గుతుందని వెల్లడించింది. దీంతో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్టాల్లో్ చలి వాతావరణం కొనసాగుతున్నది. చలిగాలుల ప్రభావం వల్ల వచ్చే జనవరి 4 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రానున్న ఐదు రోజుల పాటు ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

ఖైదీలకు సంతానోత్పత్తి హక్కుంది: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 తమ వంశాన్ని నిలబెట్టుకునే హక్కు ఖైదీలకూ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. హత్య కేసులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తికి నాలుగు వారాల పాటు పెరోల్ మంజూరు చేసింది. తన భర్త ద్వారా సంతానాన్ని పొందే అవకాశం కల్పిం చాలన్న అతని భార్య అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరిం చింది. భార్య వయసు 38 ఏళ్లు, భర్త వయసు 41 ఏళ్లను ప్రస్తావిస్తూ....శిక్షా కాలం పూర్తయ్యాక ఆ దంపతులకు సంతానాన్ని పొందే వయసు మీరిపోతుందని, వయోభారం వారి ఉమ్మడి ఆకాంక్షకు అవరోధంగా మారుతుందని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ అభిప్రాయపడ్డారు. తన భర్త ద్వారా సంతానా న్ని పొందాలన్న భార్య హక్కును ప్రభుత్వం అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కేసులోని పూ ర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఖైదీకి తన వంశాన్ని నిలుపుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తీర్పులో వివరించారు. దాంపత్య జీవనం కోసం అనుమతివ్వడం లేదని, వంశాన్ని నిలబెట్టుకోవా లన్న భార్య ఆకాంక్షను, హక్కును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఖైదీ ఇప్పటికే 14 ఏళ్లుగా జైలులో ఉన్న విషయాన్నీ న్యాయమూర్తి ప్రస్తావించారు. పెరోల్ కోసం రూ.20 వేలకు వ్యక్తిగత బాండును సమర్పించడంతో పాటు ఒకరి పూచీకత్తు ఇవ్వాలని షరతు విధించారు.

తెలంగాణ 'ప్రజాభవన్' ఘటనలో కొత్త కోణం

PANJAGUTTA POLICE STATION

హైదరాబాద్, డిసెంబర్ 29 హైదరాబాద్ బేగంపేట లోని ప్రజాభవన్ వద్ద ఈ నెల 23న జరిగిన ర్యాష్ డ్రైవింగ్ కేసులో.. ప్రధాన నిందితుడు సాహిల్‌ను తప్పించి మరొకరిని నింది తుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. అయితే.. ఇందులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడిని ఎలా తప్పించారనే విషయం తాజాగా వెలుగు చూసింది. ప్రమాదం జరిగిన రోజున రాత్రి డ్యూటీలో ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గారావు.. ఘటనాస్థలం నుంచి సాహిల్‌ను కారులో పంజాగుట్ట ఠాణాకు తీసుకొ చ్చారు. కానిస్టేబుల్‌కు అప్పగించి, పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్ష కోసం పంపారు. ఈక్రమంలో నిందితుడు తప్పించుకొని, అప్పటికే బయటున్న కారులో ఇంటికి వెళ్లాడు. తమ డ్రైవర్‌ను తన స్థానంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపాడు. అతడితో ప్రమాద సమయంలో తానే కారు నడిపినట్టు వాంగ్మూలం ఇప్పించేలా పురిగొల్పాడు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూశాక కూడా ఉన్నతాధికారులకు ఇన్‌స్పెక్టర్ అసలు విషయం చెప్పకుండా గోప్య త పాటించినట్టు తేలింది. నిందితుడు తప్పించుకొని ముంబయికి, అక్కడి నుంచి దుబాయ్ పారిపో యేందుకు సహకరించినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. దర్యాప్తును పక్కదారి పట్టించడంలో ఇన్‌స్పెక్టర్ కీలకంగా వ్యవహరించినట్టు పంజాగుట్ట ఠాణా సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారాలు సేకరిం చారు. ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు గుర్తించాకనే.. ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసినట్టు సమాచారం. ఈవ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయమై ఆరా తీస్తున్నారు.

ఇన్ చార్జ్‌ల మార్పుపై వైఎస్ఆర్‌సీపీ కసరత్తు

జగన్ పిలుపుతో తాడేపల్లికి పలువురు ఎమ్మెల్యేలు

అమరావతి,డిసెంబర్29: వైఎస్ఆర్‌సీపీ ఇన్ చార్జ్‌ల మార్పుపై కసరత్తు కంటిన్యూ అవుతోంది. సీఎం జగన్ పిలుపుతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయానికి కొంతమంది ఎమ్మెల్యేలు వచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు నియోజకవర్గ నేత దేవినేని అవినాష్‌లకు పిలుపు వచ్చింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై సీఎం జగన్ వారితో చర్చించారు. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇంచార్జీలను ఖరారు చేయనున్నారు. మరోవైపు సీఎం కార్యాలయానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా రావడం చర్చనీయాంసమైంది. గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇంచార్జీల మార్పుపై సీఎంతో చర్చించనున్నారు బాలినేని. ఏపీలో మార్పులు చేర్పులతో వైసీపీ నేతలకు టెన్షన్ పట్టుకుంది. ఎవరి సీటుకు ఎసరు పడుతుందో తెలియని పరిస్థితితో ఆందోళనలో ఉన్నారు. లోపల అసంతృప్తి ఉన్నా సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా.. ఆయన ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని స్పష్టం చేశారు.

పెళ్ళై ఏడాది కాకముందే నాగశౌర్య వేరు కాపురం..

షాకింగ్ విషయాలు చెప్పిన తల్లి

అబ్బాయిలు పెళ్ళికి ముందు ఎలా ఉన్నా పెళ్లి తరువాత మారతారు అనేది అందరికి తెల్సిన విషయమే. అత్తాకోడళ్ల మధ్య మగాడు ఇరుక్కున్నాడు అంటే అంతే సంగతులు.ఈ కాలం యువత ఎక్కువ అత్తామామలకు దూరంగా ఉండాలనే కోరుకుంటున్నారు. బంధాలు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అనేది పెద్దవారు కూడా అర్థం చేసుకుంటున్నారు. ఇక తాజాగా హీరో నాగశౌర్య తల్లి ఉషా ముల్పూరి కూడా అదే విషయాన్ని చెప్పుకొచ్చింది. హీరో నాగశౌర్య ఇండస్ట్రీలో ఎంత ఫేమసో.. అతని తల్లి ఉష కూడా అంతే ఫేమస్. నిర్మాతగా ఆమె ఎన్నో మంచి సినిమాలను టాలీవుడ్ కు అందించింది. అంతేకాకుండా ఉషా ముల్పూరి పేరుతో ఒక రెస్టారెంట్ ను ఓపెన్ చేసి.. మంచి ఫుడ్ ను అందిస్తుంది. ఇక నాగశౌర్య గతేడాది పెళ్లి చేసుకుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెల్సిందే. కర్ణాటకకు చెందిన ప్రముఖ ఇంటీరియర్ డిజైనర్ అనూష శెట్టిని ఆయన పెళ్లాడారు. బెంగళూరులోని ఓ ఫైవ్ స్టార్ హెూటల్‌లో వీరి వివాహం ఘనంగా జరిగింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పెళ్లి తరువాత నాగశౌర్య వేరుకాపురం పెట్టాడని చెప్పి ఆమె షాక్ ఇచ్చింది

" అనూష ఎంతో మంచి అమ్మాయి. తను నాకు మూడేళ్ళ క్రితం నుంచే తెలుసు. శౌర్యకు పర్ఫెక్ట్ జోడీ. ఆమెను కోడలిగా కాకుండా కూతురిలా చూసుకుంటాను. తను కూడా మమల్ని మమ్మా, డాడీ అనే పిలుస్తుంది. నా పెద్ద కోడలు అమెరికాలో ఉంది. అక్కడే యాపిల్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. అనూష ఇంటీరియర్ డిజైనర్. ఇంట్లో అన్ని పనులు చక్కబెట్టుకొని ఆఫీస్ కు వెళ్తుంది. ఎంతో మెచ్యూర్ ఉన్న అమ్మాయి. పెళ్ళైన కొన్నిరోజులకే వాళ్లు వేరు కాపురం పెట్టారు. ఇలా ఉండాలని పెళ్ళికి ముందే చెప్పుకున్నాం. దూరంగా ఉండి అప్పుడప్పుడు కలుసుకుంటేనే బాగుంటుంది. ఇది ఇప్పుడనుకున్నది కాదు.. పిల్లలు పుట్టినప్పుడు, పెరిగినప్పుడే అలా దూరం ఉండాలని అనుకున్నాం.. ఈ జనరేషన్ లో పిల్లలకు ఫ్రీడమ్ కావాలి. మా పిల్లలకు అలాగే ఇచ్చాం. ఇందులో అంతగా ఆలోచించడానికి ఏమి లేదు" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కెసిఆర్

కోరుట్ల,డిసెంబర్29 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన పథకా లన్నింటినీ అమలు చేయాలని కోరారు.

తిరుప్పావైతో భగవంతుడి సేవ !

శ్రీరంగం,డిసెంబర్29 ధనుర్మాసం అంతా సందడిగా సాగుతోంది. .మనం ఏర్పర్చుకున్న కర్మ బంధం అనేది ఒక దీపానికి పట్టిన మసి వలే మన అసలు స్థితిని గుర్తించ వీలులేనట్టుగా అంటి ఉంటుంది. మనకంటూ ఒక ఆనంద స్థితి ఉందని మరచిపోయాం. దాని వల్లే ఎన్నో క్లేశాలు పొందుతూ ఉన్నాం. భగవంతుడు మనల్ని తనంత ఆనంద స్థితికి చేర్చాలని అనుకుంటాడు. మనల్ని ఉద్ధరించడానికై భగవంతుడు ఎన్నోసార్లు అవతరించాడు. మనం ఉన్న ఈ కలియుగానికి భుజం భుజం రాసుకొనేంత చేరువలో ఉన్న ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడిగా వచ్చాడు. రామావతారంలో మాదిరిగాకాక తను కేవలం మానవుడిని అనే హద్దు అనేది లేకుండా శ్రీకృష్ణావతారంలోదేవుడిగానే వచ్చాడు . ఎన్నో లీలలు ప్రదర్శించాడు, ఎన్నో ఉపదేశాలు చేసాడు. మనల్ని బాగు చేద్దాం అని కొండంత ఆశతో వచ్చాడు, కానీ మనం మనమే తప్ప మనలో మార్పు అనేది లేదు. ఎండకు ఎండం. వానకు తడవం. గాలికి చెదరం. అట్లాంటి మన ప్రవృత్తికి విసిగి ఉన్న పరమాత్మని మనల్ని ఒక చోటికి చేర్చింది గోదాదేవి. సమస్త వేదాల సారం అని పిలవబడే తిరుప్పావైని భగవంతుణ్ణి చేరే మెట్ల మాదిరిగా అందించింది. ముప్పైపాటల తిరుప్పావైని ధనుర్మాస వ్రతంగా మనకు అందించింది. ఆమె పాడిన పాటల్లో గోపాలుడు ఉన్నాడు. ఆమె పాటలకు శ్రీరంగనాథుడే చలించి గోదాదేవిని తనవద్దకు రప్పించుకొని వివాహమాడాడు. మనకోసం తనను తానే సమర్పించుకుంది గోదాదేవి. ఆమెను స్వీకరించాడు అంటే, ఆమె మాటలని ఒప్పుకున్నట్లే కదా! ఆమె పాడిన పాటల్ని మనం పాడగలిగితే చాలు. తిరుప్పావై తమిళ సంప్రదాయంలో ఓ మహత్తర గ్రంథం. అందులో ఎన్నో భగవత్ విషయాలు దాగివున్నాయి.

14 రాష్ట్రాల మీదుగా భారత్ న్యాయ యాత్ర

– 8న ఖరారుకానున్న రూట్ మ్యాప్

న్యూఢిల్లీ,డిసెంబర్ 29: దేశ ప్రజలను ఏకం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టబోతున్న భారత్ న్యాయ యాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరమవుతున్నాయి. ఇప్పటికే 14 రాష్ట్రాల మీదుగా 67 రోజుల పాటు యాత్ర చేయాలని నిర్ణయించగా.. దీనికి సంబంధించి ఎగ్జాక్ట్ రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి ముఖ్యనేతల భేటీకి పిలుపునిచ్చింది. ఈ భేటీలో రూట్‌మ్యాప్ తోపాటు లోగో, పాటకు సంబంధించి కూడా నిర్ణయం తీసుకోనున్నారు. జనవరి 8న రూట్‌మ్యాప్, జనవరి 12న యాత్రకు సంబంధించిన ప్రత్యేక పాటను విడుదల చేస్తామని చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. ఇప్పటికే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర తీసుకొచ్చిన పాజిటివ్ వైబ్స్ ఇంకా కాంగ్రెస్ క్యాడర్‌లో కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. అయితే ఈ సారి దేశంలోని తూర్పు ప్రాంతం నుంచి పశ్చిమ ప్రాంతం వరకు భారత్ న్యాయ యాత్ర చేపట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు చేపడుతున్న ఈ యాత్ర మరోసారి సెన్సెషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి మార్చి 20 వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. మణిపూర్ నుంచి ముంబై వరకు మొత్తం 6 వేల 200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో మహిళలు, యువత, బలహీనవర్గాల ప్రజలను కలిసి మాట్లాడుతారు రాహుల్. మణిపూర్ నుంచి మొదలయ్యే ఈ న్యాయ యాత్ర.. నాగాలాండ్, అసోం, మేఘాలయ, బెంగాల్, బిహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా సాగి మహారాష్ట్రకు చేరనుంది. ఈసారి మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర కొనసాగనుంది. అయితే గతంలో మాదిరిగా పూర్తిగా పాదయాత్ర కాకుండా.. ఈ సారి మధ్యమధ్యలో బస్సు యాత్ర కూడా ఉండనుంది.

తాటి చెట్టుపై నుంచి పడి గీతాకార్మికుడికి తీవ్రగాయాలు..

వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన గీతాకార్మికులు బుర్ర వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి జారిపడిన ఘటన చోటుచేసుకుంది. శనివారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం క్షతగాత్రుడిని అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రవేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుపారు. జీవనోపాధి కోసం కులవృత్తి పైనే ఆధారపడిన వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ల్యాబర్తి గౌడ సంఘ సభ్యులు కోరుతున్నారు.

గడువులో పెండింగ్ ఈ చలాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వాహనదారులు గడువు లోపు పెండింగ్ ఈ చలాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోవాల్సిం దిగా వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. ఈ చలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించిందన్నారు. ఈ రాయితీ ప్రజల్లో అవగాహన తీసుకరావడం కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపోందించిన సోషల్ మీడియా ప్రచారాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులు డిస్ట్రిక్ట్ న్యాయ సేవ విభాగం ఛైర్ పర్సన్స్ యం. కృష్ణమూర్తి, రాధాదేవి, హనుమకొండ, వరంగల్ జిల్లా సినియర్ సివిల్ న్యాయమూర్తి, డి.ఎల్.ఎస్.ఎ కార్యదర్శులు జె.ఉపెందర్ రావు, యం. సాయికుమార్‌తో కలిసి జిల్లాకోర్టు ఆవరణలో అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ చలాన్లు పెండింగ్‌లో వున్న వాహనదారులు ప్రభుత్వం ప్రకటించిన ఈ రాయితీని వినియోగించుకోని, పెద్ద మొత్తంలో డబ్బు అదా చేసుకోవాలన్నారు. ద్విచక్రవాహనం, ఆటోవాహనాలకు 80 శాతం, కార్లు, భారీ వాహనలపై 60 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం రాయితీ ఇవ్వనున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ రాయితీలను వచ్చే నెల జనవరి 10వ, తేదిలోపు పెండింగ్ ఈ చలాన్లను మీ సేవ కేంద్రం ద్వారాగాని, పేటియం, టి.ఎస్.ఆన్‌లైన ద్వారా చెల్లింపులు చేయవచ్చని, వాహనదారుల సౌకర్యార్థం హనుకొండ అదాలత్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, సిసిఆర్‌బి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతారెడ్డి, వెంకన్న, సుబేదారి ఇన్స్‌స్పెక్టర్ షాకుర్ పాల్గోన్నారు.

ప్రతీ దరఖాస్తును స్వీకరించండి:

- కలెక్టర్ పి.ప్రావీణ్య

- నగర పరిధిలోని పలు కేంద్రాలు పరిశీలన

వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 20వ, డివిజన్ కాశిబుగ్గలోని బి.ఎన్.రావు కమ్యూనిటీ హాల్, 21 డివిజన్ లోతుకుంట కమ్యూనిటీ హాల్ వద్ద కొనసాగుతున్న దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్వాహకులు సమర్థంగా నిర్వహించుటకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతున్నదన్నారు. అభయ హస్తం 6 గ్యారంటీలతో పాటుగా వివిధ సాధారణ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యాదులను కూడా అధికారులు స్వీకరించి నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి కేంద్రంలో దరఖాస్తుల పంపిణీ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ దరఖాస్తు ద్వారా సమర్పించే వాటిని కూడా స్వీకరించాలన్నారు. దరఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు ఎదురయ్యే అనుమానాలను నివృత్తి చేయాలని ఆదేశించారువారి వెంట కార్పొరేటర్ మొహమ్మద్ ఫురా?న్, వరంగల్ (తూర్పు)నియోజకవర్గ నోడల్ అధికారి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్.డి.ఓ వాసు చంద్ర, జీయం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, బయలజిస్ట్ మాధవ రెడ్డి, తహశీల్దార్ ఇక్బాల్, వార్డు నోడల్ అధికారి సుష్మ , టిపిఓ బషీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు ఉన్నారు.

12 కిలోల ఎండు గంజాయి పట్టుకున్న పోలీసులు

WARANGAL POLICE COMMISSIONERATE
PARVATHAGIRI POLICE

పర్వతగిరి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ శివారులో 12 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు శనివారం సిఐ శ్రీనివాస్, ఎస్సై వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31ని పురస్కరించుకొని గంజాయి స్మగ్లర్లు కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గంజాయిపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. గంజాయి స్మగ్లర్లు ఏమాత్రం తగ్గకుండా తమ పని తాము ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి సరఫరా చేసే ప్రక్రియ మాత్రం మానుకోవడం లేదన్నారు. శుక్రవారం రాత్రి టాస్కోర్స్ పోలీసులతో కలిసి చింత నెక్కొండ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టి గంజాయి సరఫరా అడ్డుకున్నట్లు వివరించారు.ఈ తనిఖీల్లో మహారాష్ట్ర లోని శివరాం తాలుకా తరాలమంగులిర్పుకు చెందిన శంకర్ అశోక్ పవార్ వద్ద స్వాధీనం చేసుకున్న గంజాయి 3 లక్షలు విలువ ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించిన ఉద్యమకారులు

వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉద్యమకారులు దరఖాస్తులను సమర్పించారు. 2011వ, సంవత్సరంలో తెలంగాణ ఉద్యమంలో భాగంగా సకల సకలజనుల సమ్మె జరుగుతున్న సందర్భంలో కట్రియాల గ్రామానికి చెందిన ప్రస్తుత సర్పంచ్ గుజ్జు సంపత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి మెర్చ కార్యవర్గ సభ్యులు జడ సతీష్, బుర్ర వెంకటరమణ గ్రామంలోని బస్టాండ్ వద్ద వరంగల్, ఖమ్మం హైవే పై వంట వార్పు కార్యక్రమం నిర్వహించి, ఆర్టిసి బస్సులను అడ్డగించిన క్రమంలో అప్పటి వర్ధన్నపేట ఎస్సై వారిపై వివిధ రకాల సెక్షన్ల పేరుతో కేసులు బనాయించి, అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. దీంతో జడ్జి వారికి 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలు శిక్ష అనుభవించారు. ప్రస్తుత అధికార ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, జైలు శిక్ష అనుభవించిన వివరాలు తెలియపరచాలని దరఖాస్తులలో పొందుపరచడంతో ఉద్యమకారులను గుర్తించడమే అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఇన్ని సంవత్సరాల తర్వాత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం సంతోషకరమైన విషయమన్నారు. ఉద్యమంలో తమ వంతు పాత్రను పోషించి అటు ఆర్థికంగా, ఇటు వ్యక్తిగతంగా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తిస్తూ కార్యాచరణ రూపొందించిన కారణంగా ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీఓ ధనలక్ష్మి, ఏపీవో నాగేశ్వర్ రావు, కట్ర్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

రాష్టస్థాయి గణిత పోటీలకు ప్రభుత్వ పారశాల విద్యార్థినీ ఎంపిక

రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన గణిత పరీక్షల పోటీలో రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల 10వ, తరగతి విద్యార్థినీ ఐత స్పందన తన ప్రతిభను కనబరిచారు. జిల్లా పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి స్పందన రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యా(యుడు ఎస్వీబీ శర్మ, జిల్లాస్థాయిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే గణిత పోటీ పరీక్షల్లో పాల్గొని ఉన్నత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించుకు రావాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి మమత, ప్రభాకర్, రోహిణి దేవి, సిఆర్పి స్వర్ణలత, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారె ఉప్పలయ్య, గారె సాయిలు ఇటీవల మృతి చెందారు. శనివారం కాలనీలోని యువశక్తి యువజన సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సహాయంగా 11700 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఇకపై కాలనీకి చెందిన వారు ఎవ్వరైనా ఇబ్బందుల్లో ఉంటే యువజన సంఘం అండగా నిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, సంఘం అధ్యక్షులు గారె బాబు, ప్రధాన కార్యదర్శి గారె సందీప్, సంఘం గౌరవ అధ్యక్షులు మాచర్ల పరమేశ్వర్, గారె వెంకన్న, గారె కుమార్, సంఘం నాయకులు మహేందర్, మధు, నరేష్, బాబు, రాజు, రామకృష్ణ, అనిల్, దయాకర్, భిక్షపతి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

45వ, డివిజన్ అధ్యక్షులు రమేష్ అంత్యక్రియలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అరూరి

వరంగల్ బ్యూరో జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా తరాలపల్లి గ్రామానికి చెందిన గ్రేటర్ వరంగల్ బిఅర్ఎస్ పార్టీ 45వ, డివిజన్ అధ్యక్షులు మెరుగు రమేష్ రైలు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. సమాచారం తెలుసుకున్న వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అంతిమయాత్రలో పాల్గొని, మృతదేహానికి నివాళులు అర్పించారు.

శ్రీ మల్లికార్జున స్వామివారి హుండీ ఆదాయం లెక్కింపు

హనుమకొండ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామివారి హుండీ ఆదాయం శనివారం లెక్కింపు చేశారు. ఇఓ అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం 30.09.2023 తేదీ నుండి 30.12.2023 తేదీ వరకు 90 రోజుల వ్యవధిలో 8,55,088 రూపాయలు హుండీ ద్వారా వచ్చినట్లు వివరించారు. వివిధ టికెట్స్ ద్వారా 71,62,422 ఆదాయం వచ్చిందన్నారు. టికెట్స్, హుండీ కలిపి మొత్తం 80,17,510 రూపాయలుగా పేర్కొన్నారు. హుండీల ద్వారా వెలువడిన మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలో వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ, వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి. సంజీవ రెడ్డి, ఐనవోలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ నవీన్ కుమార్, తహశీల్దార్ విక్రమ్ కుమార్, ఏ.ఎస్.ఐ సత్యనారాయణ, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ వారు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులు రాయితీలను వినియోగించుకోవాలి

- వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్

వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఈ చలాన్లు చెల్లించుకోవడానికి వాహనదారులకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని శనివారం వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సదవకాశాన్ని వాహనదారులు వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ఈ చలాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోవాలన్నరు. ఈ%--%చలన్ పెండిరగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించిందన్నారు. ద్విచక్రవాహనం, ఆటో వాహనాలకు 80 శాతం, కార్లు, భారీ వాహనలపై 60 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం రాయితీ ఇవ్వనున్నట్లుగా తెలియజేశారు. ఈ రాయితీలను వచ్చే నెల జనవరి 10వ, తేదీలోపు పెండిరగ్ ఈ చలాన్లను మీ సేవ కేంద్రం, పేటియం, టి.ఎస్.ఆన్‌లైన ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపం చాయితీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం, ఆరు గ్యారంటీల దరఖాస్తుల పత్రాలు స్వీకరిస్తున్న సరళిని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పథకాలు వర్తిస్తాయని స్థానికులకు వివరించారు. పథకాల కోసం దళారీల మాటలు నమ్మవద్దన్నారు. ప్రభుత్వ పథకాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని సూచించారు.

ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలందరూ వినియోగించుకోవాలి

జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య.

REDMI NOTE 12 PRO 5G

వర్ధన్నపేట: జర్నలిస్ట్ వార్త,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన కార్యక్రమ ములో భాగంగా శనివారం వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండలం లోని కట్రియా ల గ్రామములో ఏర్పాటు చేసిన కేంద్రములో దరకస్తులు స్వీకరించిన ఎంపిడిఓ, ఏం పీ ఓ,పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి,గ్రామ సర్పంచి సంపత్ రెడ్డిలు,ప్రజలకు తెలియని కొన్ని విషయాల పై,అవగహన కల్పించారు, ఈ కార్యక్రమములో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ గారు అన్ని చరియ్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య విలేఖర్లతో మాట్లాడుతూ ప్రజలు తమకు కావలిసిన అరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన ధరకస్తులు అధికారులకు నేరుగా ఇవ్వాలి. ఈ రోజు ఒక్కే రోజు కాదు వచ్చే నెల 06 తారీకు వరకుఇవ్వ వచ్చు ఈ యొక్క గొప్ప అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గు జ్జ రవీందర్ రెడ్డి,బీసీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్యా,బీసీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు నాంపెల్లి రవీందర్,మైనార్టీ మండల అధ్యక్షుడు %వీణ% అక్బర్,మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్,మండల యూత్ నాయకులు దొమ్మ టి రాము,ఎస్సీ సెల్ నాయకులు తటికాయల కుమార్, ఏలికటే రాజు లు పాల్గొనడం జరిగింది.

వార్డులను సందర్శించిన వరంగల్ జెడ్.పి. సిఈఓ రామ్ రెడ్డి

వర్ద న్నపేట, జర్నలిస్టు వార్త: ప్రజా పాలన కార్యక్ర మంలో భాగంగా పలు వార్డులను శని వారం వరంగల్ జిల్లా జెడ్.పి. సిఈఓ రామ్ రెడ్డి సందర్శించారు. ఈ స దర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని 5వ, వార్డు, 6వ వార్డులలో ప్రజలకు ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించడం జరిగిందన్నారు. దరఖాస్తు ఫారంలను, రిజిస్టర్ లను సందర్శించడం జరిగిందన్నారు. వారి వెంట చైర్ పర్సన్ అంగోతు అరుణ, మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, టీమ్ లీడర్లు రాం నర్సయ్య, మండల విద్యాశాఖాధికారి రంగయ్య, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నుండి బాల్యాన్ని రక్షించుకుందాం

- వరంగల్ కమిషనరేట్ అదనపు డీసీ

WARANGAL POLICE COMMISSIONERATE
CONVERGENCE MEETING WITH LINE DEPARTMENTS & STAKE HOLDERS in view of
OPERATION SMILE - X
Anti Human Trafficking Unit (AHTU), Warangal

వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి, వారి బాల్యాన్ని కాపాడుకుందామని శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డిసిపి రాగ్యానాయక్ అధికారులకు పిలుపునిచ్చారు. వచ్చే జనవరి మొదటి తారీఖు నుండి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ పదవ విడతలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు అధికారులు సంసిద్ధం కావాలన్నారు. హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రోటక్షన్, చైల్డ్ లైన్, రెవన్యూ, విద్యా, వైద్యా, లేబర్, పరిశ్రమలు, ఎన్.జి.ఓ విభాగాలకు అధికారులు, ఇంచార్జ్ పోలీస్ అధికారులతో పరిపాలన అదనపు డిసిపి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తప్పిపోయిన, వదిలేయబడిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఎక్కడ్కైన బాలకార్మికులను గుర్తిస్తే వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ 100 నంబర్ కు సమాచారాన్ని అందించే విధంగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు ఇకపై రానున్న రోజుల్లో బాలకార్మికుల నిర్మూలకై ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు డిసిపి అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రతినెల ఒకోక్క రంగాన్ని ఎంచుకోని ఆయా రంగాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి, వారిని వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్యరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో 2015 నుండి 2023 వరకు చెపట్టిన ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ లో 3,273 మంది పిల్లలను రక్షించి, వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. 177 జె.జె యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయగా, మరో 15 మంది తప్పిపోయిన చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. అనంతరం అధికారులందరు చిన్నారులను వెట్టిచాకిరీ నుండి విముక్తిపై అవగాహన కల్పిస్తూ, రూపోందించిన గోడ ప్రతులను అవిష్కరించారు. ఈ సమావేశంలో ఏహెచ్ఐయూ ఇన్ స్పెక్టర్ వెంకట్రాం, వరంగల్ జిల్లా వైద్యాధికారి డా. వెంకట్రామణ, మూడు జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ అనిల్ చందర్, వసుధ, ఉప్పలయ్య, హనుమకొండ ఉప వైద్యాధికారి డా. మదన్ మోహన్ ఏహెచ్ఐయూ ఎస్.ఐలు ఫసీయుద్దీన్, మల్లేష్, ఏ.ఎస్.ఐ భాగ్యలక్ష్మీ, హెడ్కానిస్టేబుల్ సమీయుద్దీన్, కానిస్టేబుల్ శ్రీనివాస్, చైల్డ్ లైన్, డబ్యూసిడి, విద్యా, ఆరోగ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

రాత్రిపూట చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

CENTRAL CRIME STATION (C.C.S)
COMMISSIONERATE WARANGAL

వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాత్రిపూట చోరీలకు పాల్పడతున్న దొంగను సిసిఎస్, మడికొండ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సిసిఎస్ ఏసిపి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం నిందితుడి వద్ద సుమారు 12 లక్షల 20 వేల విలువ గల 183 గ్రాముల బంగారు అభరణాలు, 7 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మేడ్చల్ జిల్లా, గద్వాల్ ప్రాంతానికి చెందిన ఫిరోజ్, తండ్రి పేరు ఫరూక్, వయస్సు 19 సంవత్సరాలు, చిన్న వయస్సు నుండి చేడు స్నేహాలకుతో పాటు చేడు వ్యసనాలకు అలవాటు పడి, తన జల్సాలకు చిల్లర దొంగతనాలు చేయడం ప్రారంభించారు. 2018 సంవత్సంలో నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలో తాళం వేసివున్న ఇంటిలో చోరీకి పాల్పడటంతో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జువైనల్ హెూంకు తరలించారు. నిండితుడు తిరిగి 2022 సంవత్సరంలో జువైనల్ హెూం నుండి తిరిగి వచ్చిన అతనిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో తిరిగి తన జల్సాలకు అవసరమైన డబ్బు కోసం విజయవాడ, ఆల్వాల్, కీసర, సిరిసిల్ల, కామారెడ్డి పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడటంతో పోలీసులు నిందితుడిని పలుమార్లు అరెస్టు చేసి, చర్లపల్లి జ్కెలుకు తరలించారు. నిందితుడు జ్కెలు నుండి విడుదల్కె మరోసారి చోరీలు చేసేందుకు నిందితుడు మరో నేరస్తుడు (ప్రస్తుతం పరారీలో వున్నాడు) అనిల్ తో కలిసి ఈనెల 21వ, తేది వరంగల్ కు వచ్చిన నిందితుడు మామూనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసి వున్న ద్విచక్రవాహనాన్ని చోరీ చేసిన అదే వాహనంపై నిందితులు ఇద్దరు ఈనెల 22వ, తేదిన మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్టుపల్లి గ్రామంలో తాళం వేసి వున్న ఇంటిలో 18.6 గ్రాముల బంగారం, 6 గ్రాముల వెండి అభరణాలు చోరీ చేశారు. క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ ఐ.పి.ఎస్ అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిసిఎస్ పోలీసులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించి నిందితుడుని గుర్తించినట్లు తెలిపారు. మడికొండ చౌరస్తాలో పోలీసుల నిర్వహిస్తున్న వాహన తనీఖీల్లో నిందితుడి వద్ద బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు అనుమానంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభను కనబరిచిన సిసిఎస్ ఎసిపి మల్లయ్య, సిసిఎస్, మడికొండ, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు శంకర్ నాయక్, వేణు, దేవేందర్, ఏఏఓ సల్మాన్పాషా, సిసిఎస్, మడికొండ ఎస్.ఐలు రాజేందర్, రాజబాబు, ఏ.ఎస్,ఐ అశాభి, హెడ్ కానిస్టేబుళ్ళు రవికుమార్, వేణుగోపాల్, జంపయ్య, ఓదయ్య, కానిస్టేబుళ్ళు వంశీ, సూర్యప్రకాశ్, ఐటీకోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్, మడికొండ పోలీస్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందించారు.

ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర సమయం సమీపిస్తుంది

- నత్తనడకన నడుస్తున్న జాతర ఏర్పాట్లు

- అయోమయంలో మల్లన్న స్వామి భక్తులు

ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి దేవాలయ జాతరకు సమయం సమీపిస్తుంది. వైభవంగా నిర్వహించే మల్లన్న జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. నమ్మి కొలిచే మల్లన్న స్వామిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని నమ్మిన భక్తులు వారి భక్తి రూపంలో కోట్ల రూపాయల కానుకలు మల్లన్న స్వామికి సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు ఇతర ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. అలాంటి అత్యంత వైభవం కలిగిన జాతరకు సరిగ్గా చెప్పాలంటే సమయం 15 రోజులు మాత్రమే ఉంది. ఇంత తక్కువ సమయంలో లక్షలాదిమంది భక్తులు స్వామి దర్శనానికి ఆలయాన్ని సందర్శిస్తే సౌకర్యాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారన్న విషయమై భక్తులు అయోమయం చెందుతున్నారు. ప్రతి జాతరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు నెల రోజుల ముందు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకునేవారు. గతంలో నిర్వహించిన జాతరలో ఏర్పడిన లోటుపాట్లను మందలిస్తూ, ప్రస్తుతం నిర్వహించే జాతర ఏర్పాట్ల కార్యచరణపై సంబంధిత అధికారులతో చర్చించేవారు. ఈసారి సమీక్ష సమావేశం 15 రోజుల సమయం మాత్రమే ఉండగా నేడు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇంత తక్కువ సమయంలో అధిక సంఖ్యలో హాజరై భక్తులకు సౌకర్యాలు కొరత నిర్మూలించే అవకాశం ఉంటుందా..? అంటూ సమీక్ష సమావేశంపై భక్తులు

బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సమీక్ష సమావేశం సందర్భంగా నేడు ఆలయ నిర్వహణకు ప్రస్తుతం ఉత్సవ కమిటీని ఎన్నుకునే అవకాశం చేస్తున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని చంద్రయ్యపల్లె గ్రామంలో శనివారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే బలహీన వర్గాల అభివృద్ధి చెందినట్లు తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోసం ఎదురు చూశారని అన్నారు. ప్రజాభిప్రాయంతో ప్రజల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తక్షణమే సమయాన్ని వృధా చేయకుండా సంక్షేమ పథకాల పంపిణీలో ప్రతిష్టాత్మకంగా ప్రణాళికను ప్రభుత్వం రూపొంది ంచిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఇతరత్రా అవసరాల నిమిత్తం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా పలన కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

HAARIKA & HASSINE CREATIONS


SECOND SINGLE
Oh my Baby..
PROMO ON 11TH DEC AT 04:05PM
FULL SONG ON 13TH DEC
IN CINEMAS 12th JAN 2024
గుంటూరు కారం
HIGHLY INFLAMMABLE
TRIVIKRAM
S RADHA KRISHNA (CHINABABU)
THAMAN S MANOJ PARAMAHAMSA NAVIN NOOLI
AS PRAKASH RAM LAXMAN YUGANDHAR T

సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

కుర్చీ మడతపెట్టి..పాట సూపర్

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్‌–ఎస్‌ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.



బింబిసారతో పోల్చుకుంటే...

డెవిల్ కలెక్షన్లు అంతంతమాత్రమే?

టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్ .. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది. కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది.

సినిమా కథలోకి వెళితే.. 1945 లో బ్రిటిష్ సైన్యం నేతాజీని పట్టుకోవడాని పన్నాగాలు పన్నుతుంటుంది. నేతాజీ ఇండియా వస్తున్నారని సీక్రెట్ ఏజెంట్స్ ద్వారా బ్రిటిష్ జనరల్ కు సమాచారం అందుతుంది. అదలావుండగా.. రాసపాడు జమిందారు విజయని ఎవరో హత్య చేస్తారు. ఈ కేసుని విచారించడానికి బ్రిటిష్ సీక్రెట్ ఏజంట్ డెవిల్ (కళ్యాణ్ రామ్)ని రంగంలో దిగుతాడు. తర్వాత ఏమైయింది ? అసలు నేతాజీని పట్టుకోవానికి, విజయ హత్యకు లింక్ ఏమిటనేది చిత్రకథ.

అమీర్ తనయ ఐరా లవ్‌మ్యారేజ్

3న ముంబైలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు

బాలీవుడ్ స్టార్ హీరో అమిర్‌ఖాన్ కుమార్తె ఐరా ఖాన్ పెళ్లి వేడుకకు అంతా సిద్ధమవుతోంది. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ శిఖరే ని ఐరా ఖాన్ ప్రేమించి పెళ్లాడబోతోంది. కుమార్తె ప్రేమను ఆమిర్ ఖాన్ అంగీకరించడమే కాకుండా.. వారి పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఐరా, నుపుర్‌ల నిశ్చితార్థం 2022 నవంబర్ 18న జరగగా.. పెళ్లి 2024 జనవరి 3వ తేదీన ముంబైలోని 'తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్'లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వీరి పెళ్లికి సంబంధించి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇరు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం.. ప్రీ వెడ్డింగ్ పనులను జరుపుకుంటూ వస్తున్నారు. రీసెంట్‌గా ముంబైలో ఓ గ్రాండ్ పార్టీని జరిపినట్లుగా కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో ఐరా, నుపుర్ ఒకరినొకరు చూసుకుంటున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. ఇక వీరి మ్యారేజ్ రిసెప్షన్‌కు సంబంధించి బాలీవుడ్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. న్యూ ఇయర్ కావడంతో.. ఆ సెలబ్రేషన్స్‌లో బిజీగా ఉన్న సెలబ్రిటీలు ఈ పెళ్లికి హాజరు కావడం కష్టం అని భావించిన ఆమిర్ అండ్ ఫ్యామిలీ.. రిసెప్షన్‌ను మాత్రం భారీ స్థాయిలో గ్రాండ్‌గా నిర్వహించాలని ఎ÷–లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జైపూర్‌లో లావిస్ రిసెప్షన్‌ను ప్లాన్ చేశారని, ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరుకానున్నారనేలా టాక్ వినిపిస్తోంది. ఐరా, నుపుర్‌ల విషయానికి వస్తే.. ఆమిర్ ఖాన్ ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ వద్ద.. ఐరా కూడా ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకునేది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి.. ఆ తర్వాత ప్రేమగా మారింది.

రెండేళ్ల కష్టమే ..మా డెవిల్

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందననే రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 'మా 'డెవిల్' సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా 'డెవిల్' చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు సౌందర్ రాజన్‌గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా పదెనిమిది రోజుల్లోనే సెట్స్‌లోకి అడుగు పెట్టేశారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. వాసుగారు, మోహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. 'బింబిసార' రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ 'డెవిల్' సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు.

నాగబాబు..వర్మల మధ్య పోస్టుల యుద్ధం

పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం

మెగా బ్రదర్ నాగబాబు, రామ్ గోపాల్ వర్మల మధ్య మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. రీసెంట్‌గా వర్మ ఓ ఛానల్‌లో తనని టా÷–గ్గ÷ట్ చేస్తూ ప్రసారాలు చేశారని.. అందుకు సంబంధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై నాగబాబు సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. నాగబాబు చేసిన పోస్ట్‌కు వర్మ కూడా అదే విధంగా ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. వర్మ రిప్లైకి మరోసారి నాగబాబు థ్రెడ్స్ వేదికగా స్పందిస్తూ 'కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి' అంటూ షాకింగ్‌గా స్పందించారు. వర్మ గారు మీరు నా పోస్ట్‌కి స్పందించినందుకు చాల సంతోషంగా ఉంది కొంచెం షాక్‌కి కూడ గురయ్యాను. ఎందుకంటే మీరు చనిపోయి దాదాపు ఇరవై ఏళ్లు దాటింది ఇంకా బతికున్నాను అనుకుని తిరుగుతున్నారు. మీ ఆత్మ మాత్రమే తిరుగుతోంది అది గ్రహించాలి మీరు, ఏదోక రూపంలో నా పోస్ట్‌కి బదులు ఇచ్చినందుకు సంతోషం, ఎప్పటికి మీ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను. కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... అని మెగాబ్రదర్ నాగబాబు థ్రెడ్స్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు.. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన వర్మను ఉద్దేశించి.. ఆర్జీవీ గారిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తప్పు.. నేను కూడా వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్జీవీగారూ మీరేం భయపడకండి.. మీ జీవితానికి ఏ డోఖా లేదు. మీ ప్రాణానికి ఏ అపాయం వాటిల్లదని నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ మాటకొస్తే ఇండియాలో ఏ పనికిమాలిన వెధవ మీకెటువంటి హాని తలపెట్టడు. ఎందుకంటే హీరో, విలన్ కొట్టుకుంటుంటే మధ్యలో కమెడియన్ గాడ్ని ఎవడు చంపడు కదా.. మీరేం వర్రీ అవకండి. నిశ్చింతగా, నిర్భయంగా ఓ ఒడ్కా పెగ్గేసి పడుకోండి. మీ శ్రేయోభిలాషి' అంటూ నాగబాబు పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు వర్మ స్పందిస్తూ.. 'సార్ నా కన్నా పెద్ద కమెడియన్ ఎవడంటే.. నా సినిమాలో మీరు.. మీ తమ్ముడి దగ్గర డబ్బులడుక్కుని టీ తాగి పడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లను చూసిన వారంతా.. మళ్లీ నాగబాబు, వర్మల మధ్య యుద్ధం మొదలైందిరో.. అంటూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.